విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 11, మార్చి 2024 8పేజీలు

అధికార నందిపై ఆదిదేవుని వైభవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వ రోజైన ఆది వారం ఉదయం ఆదిదేవుడు అధికార నందిపై పుర విహారం చేశారు. ఆది దేవుని దేవేరి జ్ఞానప్రసూనాంబదేవి కామధేనువుపై ఆయనను అను సరించారు. అంతకు మునుపు అలంకార మండపంలో గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. ఆలయ పురోహితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం గంగాభవాని సమేత శ్రీకాళహస్తీశ్వరుని అధికార నందిపై పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని కామధేనువు పైనా అధిష్టించి పురవిహారానికి తీసుకు వచ్చారు. మూషిక వాహనంపై వినాయకుడు, చప్పరాలపై శ్రీవల్లీ, దేవసేన సమేత కుమారస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప స్వామి, అమ్మవార్లను అనుసరించారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య పురవిహారానికి వచ్చిన ఆదిదంప తులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతుల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నేడు సభాపతి కల్యాణం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సాలను పురస్కరించుకుని 9రోజైన సోమవారం సభాపతి కల్యాణం నిర్వహించనున్నారు. సభాపతిగా పిలువబడే నటరాజస్వామికి శివకామసుందరితో కల్యాణం నిర్వహిస్తారు. ఈ కల్యాణం ఆలయ ప్రాంగణంలోని 16కాళ్ల మండపం వద్ద జరుగుతుంది. ఇక సభాపతి కల్యాణం జరిగే రాత్రిని ఆనందరాత్రిగా వ్యవహరిస్తారు.

శ్రీకాళహస్తి ఎవరికి దక్కేనో...?

టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుతో టికెట్ల ఉత్కంఠ

అధిష్టానం నిర్ణయం కోసం నిరీక్షణ

విశాలాంధ్ర-తొట్టంబేడు : తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ మధ్య పొత్తు ఖరారు కావడంతో శ్రీకాళహస్తిలో టికెట్ ఉత్కంఠ నెలకొంది. తెలుగుదేశం పార్టీ నుంచి దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి... జనసేన పార్టీ నుంచి వినుత కోటా... భారతీయ జనతా పార్టీ కోలా ఆనంద్ కుమార్ ఇక్కడ టికెట్ ఆశిస్తున్నారు. ఈ ముగ్గురూ టికెట్ తమకే దక్కుతుందని ధీమాగా ఉన్నారు. ఎవరికి వారు సొంతంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ముగ్గురు నేతలూ తమ పార్టీల అధిష్టానం వద్ద పలుకుబడి ఉండటంతో ఎవరికి టికెట్ ఇస్తారో రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేయలేని పరిస్థితి ఏర్పడింది. సార్వత్రిక ఎన్నికలకు వారం రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుండటంతో శ్రీకాళహస్తిలో ఉత్కంఠ తారా స్థాయికి చేరుకుంది.శ్రీకాళహస్తి నియోజకవర్గం 1951లో ఏర్పడింది. 1952 నుంచి ఇంతవరకు ఇక్కడ 16పర్యాయాలు శాసనసభ ఎన్నికలు జరిగాయి. ఇందులో ఏడు పర్యాయాలు కాంగ్రెస్... ఏడు పర్యాయాలు తెలుగుదేశం... స్వతంత్ర అభ్యర్థి ఒకసారి... వైసీపీ ఒకసారి విజయం సాధించాయి. 1952లో అద్దూరి బలరామిరెడ్డి (కాంగ్రెస్) ఇక్కడ నుంచి గెలుపొందారు. అప్పట్లో రాష్ట్రంలోనే అద్దూరికి అత్యధిక మెజార్టీ. అయితే నీలం సంజీవరెడ్డి కోసం ఈయన తన శాసనసభ స్థానానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 1953 చివరిలో జరిగిన ఉప ఎన్నికల్లో నీలం సంజీవరెడ్డి (కాంగ్రెస్) ఇక్కడ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 1955లో పత్ర సింగారయ్య (కాంగ్రెస్), 1962లో అద్దూరు బలరామిరెడ్డి (కాంగ్రెస్), 1967లో బొజ్జల గంగ సుబ్బరామిరెడ్డి (స్వతంత్ర), 1978లో ఉన్నం సుబ్రహ్మణ్యం నాయుడు (కాంగ్రెస్), 1983లో అద్దూరి దశరథరామిరెడ్డి (టీడీపీ), 1985లో సత్రవాడ మునిరామయ్య (టీడీపీ), 1988లో తాటిపర్తి చెంచురెడ్డి (కాంగ్రెస్), 1989, 1994, 1999లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి (టీడీపీ), 2004లో ఎస్సీవీ నాయుడు (కాంగ్రెస్), 2009, 2014లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి (టీడీపీ), 2019లో బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ) శాసనసభ్యులుగా గెలుపొందారు. శ్రీకాళహస్తి నుంచి ఆరు పర్యాయాలు పోటీ చేసి... ఐదు పర్యాయాలు విజయం సాధించిన శాసనసభ్యులుగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రికార్డు సృష్టించారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఓటర్లు ఎవరిని ఆశీర్వదిస్తారో వేచి చూడాలి. 2019 శాసనసభ ఎన్నికల ఫలితాలు పరిశీలిస్తే...2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి నుంచి బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ), బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి (టీడీపీ), నగరం వినుత (జనసేన) కోలా ఆనంద్ కుమార్ (బీజేపీ) పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో బియ్యపు మధుసూదనరెడ్డికి 1,09,541 (55.89 శాతం), బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి 71,400 (36.43శాతం), నగరం వినుతకు 5,274 (2.69శాతం), కోలా ఆనంద్ కుమార్ కు 4,004 (2.04శాతం) ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ) 38,141ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

బొజ్జల కుటుంబం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ టికెట్ తనకే వస్తుందనే నమ్మకంతో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గత ఏడాది ఏప్రిల్ నుంచే 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం పేరుతో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఈయన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే ఉన్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మొదట తొట్టంబేడు మండలంలో ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. ఆ తరువాత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి రేణిగుంట మండలం నుంచి ప్రచారం మొదలు పెట్టారు. ఆ మండలంలో ఆమె ఇంటింటికీ తిరిగారు. ఆ తరువాత ఆమె శ్రీకాళహస్తి పట్టణంలో ఎన్నికల ప్రచారం పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె తొట్టంబేడు మండలంలో పర్యటిస్తోంది. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి రాబోయే ఎన్నికల్లో తన భర్త సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తోంది. ఇక బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒకవైపు పార్టీ కార్యక్రమాలు చూసుకుంటూనే మరోవైపు క్షేత్ర స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈయన ప్రస్తుతం ఏర్పేడు మండలంలో పర్యటిస్తున్నారు. అంతకుమునుపు తొట్టంబేడు, రేణిగుంట, శ్రీకాళహస్తి మండలాల్లో కూడా ఈయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాలకు చెందిన అధికార పార్టీ జడ్పీటీసీలను, మరో మాజీ జడ్పీటీసీని టీడీపీలోకి తీసుకు వచ్చిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిలో పడ్డారు. ఈయన ప్రతిపక్షంలో ఉంటూ ఎన్నో పోలీసు కేసులు పెట్టించుకున్నారు. సుధీర్ పై 15 వరకు పోలీసు కేసులు ఉన్నాయి. ఈయన అనుచరులపై కూడా పదుల సంఖ్యలో పోలీసులు కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈయనకు మంచి మిత్రుడు. కొన్ని దశాబ్దాలుగా నారా, బొజ్జల కుటుంబ మధ్య మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

2

తీర గ్రామాలు తాగునీటి కష్టాలు

పల్లెల్లో తీరని దాహం- పని చేయని పంచాయతీ కొళాయిలు

పొలంలో ఉన్న బావులు వద్దకు మహిళలు పరుగులు - పట్టించుకోని పాలకులు అధికారులు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : కాలం మారుతున్న ఆధునిక టెక్నాలజీ పెరుగుతున్న పల్లెల్లో మాత్రం పల్లె వాసుల జీవితాలు మారడం లేదు. ఎన్ని ప్రభుత్వాలు మారిన అధికారులు మారుతున్న తీర ప్రాంతాల్లోని గ్రామాల్లో మాత్రం త్రాగునీటి కష్టాలు తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు. గుక్కెడు త్రాగు నీటి కోసం పంట పొలాల్లో ఉన్న బావులు, గుంటలు వద్దకు గ్రామల్లోని ప్రజలు పరుగులు తీస్తున్నారు దొరవారిసత్రం మండల పరిధిలోని మీజూరు కారికాడు వేలకాడు,కల్లూరు, కల్లూరు కండ్రిగ, తదితర గ్రామాల్లో నేటి కూడా తాగునీటి కష్టాలతో నాన్న ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పేరుకే మంచినీటి కొళాయిలను ప్రతి ఇంటికి అందించాము అన్నారు కానీ ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో తాగునీటి సమస్యను పరిష్కరించిన దాఖలు లేవు. తీర ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీటి కోసం కష్టాలు పడక తప్పడం లేదు. సుమారు పల్లెల నుండి సుమారు కిలోమీటర్ దూరం వ్యవదిలో ఉన్న పంట పొలాల్లో నేల బావులు,గంటలలో ఉన్న నీటిని తెచ్చుకొని దాహాన్ని తీర్చుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఈ నెల 14 న రైతాంగ పోరాటానికి

ప్రజా సంఘాల మద్దతు

సభలు సమావేశాలు ప్రదర్శనల ను జయప్రదం చేయండి

-కరపత్రాలను విడుదల చేసిన ప్రజాసంఘాల నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి: 540 రైతు సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రంలో రైతు సంఘాల సమైక్య కార్మిక సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుపతి జిల్లాలో నిన్న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి జిల్లాలో చేపట్టవలసిన కర్తవ్యాలను రూపొందించడం జరిగింది అందులో భాగంగా జిల్లాలో విస్తృతస్థాయిలో కర పత్రాలు పంపిణీ చేయాలి అని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై ప్రజానీకానికి వివరించాలని నిర్ణయించడం జరిగిందిఅందులో భాగంగా తిరువానారు బైపాస్ యోగిమల్లవరం బ్రిడ్జ్ వద్ద ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో కరప త్రాలను విడుదల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి. రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బండి చలపతిలు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో పెద్ద ఎత్తున రైతాంగ పోరాటం నిర్వహించడం జరిగింది ఆ పోరాటానికి దేశవ్యాప్తంగా

2లో

శ్రీకాళహస్తి ఎవరికి దక్కేనో...?

(మొదటి పేజి తరువాయి)

యువగళం సభలో నారా లోకేష్...

శ్రీకాళహస్తిలో భేరివారి మండపం వద్ద జరిగిన సభలో చంద్రబాబు ఇద్దరూ బొజ్జల కుటుంబాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. టికెట్ విషయంలో ఈ అంశాలు విషయంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి అనుకూలిస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వినుత విస్తృత ప్రచారం జనసేన నియోజక వర్గం ఇన్ ఛార్జి వినుత కోటా కూడా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. 'ఈమె కూడా సుమారు ఆరు మాసాలుగా 'ఏపీ నీడ్స్ పవన్ కల్యాణ్' పేరుతో ఇంటింటి ప్రచారం చేస్తోంది. అధికార పక్షంపై ధైర్యంగా విమర్శలు చేస్తూ వినుత అందరి దృష్టిలో పడ్డారు. ఇందులో భాగంగానే వినుత భర్త చంద్రబాబును కూడా పోలీసులు అరెస్టు చేసి శ్రీకాళహస్తి సబ్-జైలులో 15 రోజులకు పైగా ఉంచారు. ఆ తరువాత ఆయన బెయిల్ పై వచ్చారు. ఇక ఈమె నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ జనసేనను ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తోంది. వినుత కుటుంబానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ వద్ద మంచి గుర్తింపు ఉంది. ఉమ్మడి అభ్యర్థిగా తనకు టికెట్ ఇవ్వడానికి ఈ అంశాలు దోహద పడతాయని వినుత ఆశగా ఉంది. ఎన్నికల ప్రచారం చేసుకోవాలని జనసేన అధిష్టానమే తనకు సూచించినట్లు కూడా వినుత తన అనుచరుల వద్ద చెబుతోంది. ధీమాగా కోలా ఆనంద్ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఉమ్మడి అభ్యర్థిగా తనకే టికెట్ ఇస్తారని ధీమాగా ఉన్నారు. సుమారు వారం రోజుల పాటు ఢిల్లీలో మకాం వేసిన కోలా ఆనంద్ ఆదివారం ఉదయం శ్రీకాళహస్తికి వచ్చారు. శ్రీకాళహస్తి టికెట్ అధిష్టానం తనకే కేటాయిస్తుందని ఆయన తన అనుచరుల వద్ద చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో కోలా ఆనంద్ ఈ ఏడాది జనవరి నుంచి ప్రచారం ప్రారంభించారు. బీజేపే నేతలు శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు మండలాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో సైతం బీజేపీ ఎన్నికల ప్రచారం చేస్తోంది. అంతకు మునుపు కోలా ఆనంద్ (వికసిత్ భారత్' పేరుతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. కోలా ఆనంద్ కు బీజేపీ అగ్ర నేతలు అమిత్ షా, జేపీ నడ్డాతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి వద్ద కూడా ఈయనకు మంచి గుర్తింపు ఉంది. బీజేపీ అగ్ర నేతలతో ఉన్న సన్నిహిత సంబంధాలు తనకు శ్రీకాళహస్తి టికెట్ ఇవ్వడదానికి దోహద పడతాయని కోలా ఆనంద్ ధీమాగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీకాళహస్తి ఉమ్మడి అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తారో అందరిలో ఉత్కంఠ నెలకొంది. అతి త్వరలోనే ఈ ఉత్కంఠకు తెర పడుతుందని ఆ పార్టీల నేతలు చెబుతున్నారు.

ప్రజా సంఘాల మద్దతు

(మొదటి పేజి తరువాయి) రైతు కార్మిక వ్యవసాయ కార్మిక పేద మధ్య తరగతి ప్రజానీకం మద్దతు రావడంతో బిజెపి ప్రభుత్వం తలవంచి ప్రధాని క్షమాపణ చెప్పి వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు వ్రాత పూర్వక హామీ ఇవ్వడం జరిగింది అయినా ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ సమావేశాలలో గాని క్యాబినెట్ మీటింగ్ లో గాని నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్టు గానీ వెనుకకు తీసుకొంటున్నట్లు గానీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించలేదు అనేకసార్లు ప్రభుత్వాన్ని 540 రైతు సంఘాల సంయుక్త కిషాన్ మోర్చా కోరిన ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే మరో మారు ఢిల్లీలో రైతాంగం ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోరాటానికి పూనుకుంటూ ఢిల్లీకి రైతులు బయలు దేరగా ఢిల్లీ వద్దకు రైతాంగాన్ని రానివ్వకుండా ఉండడం కోసం హర్యానా పంజాబ్ సరిహద్దుల్లోనే రైతాంగం పై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది విషవాయువులు చిమ్మింది. రైతాంగం సాగిస్తున్న పోరాటం15 డిమాండ్ల సాధన కోసం కార్మిక కర్షక ఐక్యతలో భాగంగా అందరూ ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చింది రానున్న ఎన్నికలలో బిజెపి ని నరేంద్ర మోడీ ని వారికి సపోర్ట్ చేసే పార్టీలను ఓడించాలనిఅప్పుడే రైతాంగానికి కార్మిక వర్గానికి పేద ప్రాజానీకానికి రక్షణ ఉంటుందని అందుకోసం గ్రామ గ్రామాన విశ్రుత ప్రచారం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని 14 న అన్ని మండల కేంద్రాలలో నియోజక వర్గ కేంద్రాలలో ప్రదర్శనలు సభలు సమావేశలు రైతులు కార్మికులు పేద ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొనాలి అని వారు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేవైరాజా ప్రజా సంఘాల నాయకులు నవీన్ పద్మనాభ రెడ్డి బాబు నాగరాజు సెంథిల్ ప్రమీల విజయమ్మ హరికృష్ణ మునికృష్ణ నాగరాజు శ్రీనివాసులు మరియు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

చిన్నారులకు కాలం చెల్లిన తినుబండారాలు అమ్మేస్తున్నారు

బూమ్ బూమ్ చాక్లెట్ తింటే పిల్లలు అనారోగ్యానికి గురియ్యే పరిస్థితి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలో చిన్నపిల్లలు ప్రాణాలు పోయినా పర్వాలేదు బూమ్ బూమ్ చాక్లెట్ ఏజెన్సీ గుత్తేదారులు మూడు పువ్వులు ఆరు కాయలు వ్యాపారస్తులు తమ ఇష్టారాజ్యంగా అమ్మేస్తున్నారు దీనిపైన తల్లిదండ్రులు గమనించి ఓ దుకాణ షాపులో బూమ్ బూమ్ కొనుగోలు చేశారు పిల్లలు తింటున్న సమయంలో దీన్ని గమనించిన తల్లిదండ్రులు ఎక్స్ డేట్అయిపోయి రెండు నెలలు కావచ్చిన ఓ దుకాణ షాపు యాజమాన్యం బూమ్ బూమ్ చాక్లెట్ అమ్ముతున్నాడు పుత్తూరు కు సంబంధించిన ఏజెన్సీ అనే వ్యక్తి నగిరి నియోజకవర్గంలో మొత్తం సూపర్ మార్కెట్లో చిన్న దుకాణ షాపు వద్ద తేడా లేక పక్క మండలం నారాయణవనం ఎక్కడపడితే అక్కడ బూమ్ బూమ్ చాక్లెట్ జోరుగా వెక్కిరిస్తున్నారు దీనిపైన సంబంధించిన శాఖ అధికారులు స్పందించకపోవడంతో చాక్లెట్ ఏజెన్సీ వారు ఎలాగైనా అమ్మేస్తూ తమ ఖాతాలోకి వేల రూపాయలు పెంచుకుంటున్నారు అభయం సమయం తెలియని చిన్న పిల్లలు తిని అనారోగ్యానికి గురై వారు ప్రాణమిదికే తెచ్చుకునే పరిస్థితి ఏర్పడుతున్నాయి ఇలాంటి వాటిని ఉన్నత స్థాయి అధికారులు స్పందించి వెంటనే చాక్లెట్ ఏజెన్సీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిల్లలు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

ఘనంగా సత్యవేదు దేవాంగ సంక్షేమ సంఘం వార్షికోత్సవం

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సత్యవేదు దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు జక్కల పాండురంగయ్య అధ్యక్షతన సంఘం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగింది. రాష్ట్ర కమిటీ ప్రతినిధులుగా మన్నెముద్దు శ్రీనివాసులు, నాపకుమారస్వామి, గుత్తి త్యాగరాజు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన, గణపతి, దేవాంగ మూల పురుషుడు దేవల మహర్షి, శ్రీ చౌడేశ్వరి దేవికి పూజలు నిర్వహించారు. తదనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి యారాశి మురలీకృష్ణ సంఘం నివేదిక ను చదివి వినిపించారు. ఇటీవల శివైక్యం పొందిన దేవాంగులకు నివాళులు అర్పించారు. సంఘం లావాదేవీల జమ ఖర్చులు వార్షిక నివేదికను కోశాధికారి పోజుల రవిబాబు తెలియజేసారు. ఈ నేపథ్యంలో దేవాంగ కురువృద్ధులు బీరక పద్మమ్మ, జక్కుల సాగరమూర్తి, పోజుల చెంగళయ్య శెట్టిలను ఘనంగా సత్కరించారు. పలు తీర్మాణాలు చేసి, ఆమోదం పొందారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఐక్యత ముఖ్యంగా సమ సమాజంలో అన్ని రంగాల్లో రానిస్తూ కీర్తి ప్రతిష్టలు పొందాలని సూచించారు. దేవాంగ సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తూ జక్కుల పాండురంగయ్య, జక్కుల సాగరమూర్తి చెరో ఐదు వేలు చొప్పున పది వేలు రూపాయలు నిధికి ప్రకటించారు. కార్యక్రమంలో హాజరైన వారికి లాటరీ పద్ధతిలో ఆశ్చర్యకరమైన బహుమతి ఒకరికి అందజేయడం జరిగింది. వందన సమర్పణతో కార్యక్రమంను ముగించారు. ఈ కార్యక్రమంలో పృథ్వి త్రివిక్రమ్, శివయ్య, చెంచులయ్య, సజ్జ శివానందం, బండారు మోహన్ బాబు, ఉదయ్ కుమార్, మధుబాబు, యుగంధర్, జక్కుల శివానందం, మన్నెబాబు, బాబు, అయ్యప్ప, గిరి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తి జరగుతున్న వివిధ కల్చరల్ కార్యక్రమాలు

ముట్టింగితిప్పలో తాగునీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం పాండూరు పంచాయితీ లోని ముట్టంగి తిప్ప ఎస్టీ కాలని లో ఉన్న ప్రజలు గత కొంతకాలం గా ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం దొరికింది.ఎంపిటీసి అంకమ్మ చిన్నెయ్య సర్పంచ్ కవిత కిష్టయ్య, గ్రామ స్తుల అభ్యర్థన మేరకు వైసిపి సీనియర్ నేత ఎంపిపి పద్మప్రియ భర్త దామోదర్ రెడ్డి ముట్టంగి తిప్ప లో పర్యటించి గ్రామవాసుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. తక్షణమే స్పందించిన దామోదర్ రెడ్డి రోజుల వ్యవధికాలంలోనే అక్కడి వాసుల త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. వాటర్ ట్యాంక్ ప్రధాన పైపులైన్ నుండి దాదాపు 600 అడుగులకు పైగా పైపులైన్ వేయించి, ఎనిమిది నీటి కుళాయిలను ఏర్పాటు చేశారు. ఆదివారం ముట్టంగితిప్ప వాసులకు తాగునీటి సరఫరా చేయడం కూడా జరిగింది. దాంతో దామోదర్ రెడ్డికి ఎంపిటీసి, సర్పంచ్, గ్రామవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

చింతవరంలో సునీల్ శంఖారావం

విశాలాంధ్ర-చిల్లకూరు: పాశిం సునీల్ కుమార్ ఆదివారం చింతవరం గ్రామంలో చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రిని చేయడంకోసం, ప్రజా మద్దతు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమపథకాలు మరియు ప్రజలకు సుపరిపాలన కోసం చంద్రబాబునాయుడును అదికారంలోకి తీసుకునిరావాలని పిలుపునిచ్చారు. అలాగే గూడూరు అసెంబ్లీ అభ్యర్థిగా తనకు అవకాశం, చంద్రబాబు, లోకేష్ బాబు ఇచ్చారని తనను ఆదరించాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకులు కరీముల్లా , సీనియర్ నాయకుడు ఎస్వీఆర్ , సమన్వకర్త వెంకటేశ్వరరెడ్డి, సరుపూరు నాగేశ్వరరావు నాయుడు, పచ్చువ వేంకటేశ్వర్లు నాయుడు స్థానిక నాయకులు పసల వెంకటేశ్వర్లు ,వల్లూరు ప్రకాశం , ఉదయశేఖరరెడ్డీ , ఉలస వెంకటేశ్వర్లు , తలారి సాయి , గోను శ్రీనివాసులు మహిళా నాయకులు గుండాల లీలావతి, దాసరి శైలజ , నేలటూరు సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన సమస్యలను పరిష్కరించండి

మున్సిపల్ కమిషనర్ కోరిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వాటిని పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లను బిజెపి నాయకులు కోరారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ను గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో ప్రధాన సమస్యలు వీధిలైట్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం లాంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. దీనికి స్పందించిన కమిషనర్ పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కమిషనర్ ను కలిసిన వారిలో బిజెపి జిల్లా సెక్రటరీ బిందు మహేశ్వర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ కో కన్వీనర్ కే. నరేంద్ర, టౌన్ జనరల్ సెక్రటరీ గుంజి శ్రీనివాసరావు, టౌన్ ఉపాధ్యక్షులు ఐ. సురేష్ బాబు, టౌన్ కార్యదర్శులు కే. భార్గవ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులాల ఐక్యత నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర-కోట:- కోటలోని బీసీ కులాల ఐక్యత కార్యాలయంలో ఆదివారం బీసీల నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.అధ్యక్షులుగా మర్లపల్లి గోపికృష్ణ,ఉపాధ్యక్షుడు ఇరగరాజు రవి,జనరల్ సెక్రటరీ పురం హరీష్,సెక్రటరీ పలమాల రాఘవ, ట్రెజరర్ యాకశిరి.రవికుమార్, జాయింట్ సెక్రెటరీ కమిటీ సభ్యులు పేట.సుదీర్,నడవల కోటయ్య, గూడూరు కృష్ణ,కోట బాల,అడ్వైజర్ కమిటీ సభ్యులు కోడూరు రాములను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మర్లపల్లి గోపి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వచ్చిన ఎడల వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.అలాగే బీసీలకు సంబంధించి పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ,బీసీ వృద్ధులకు చేయూత,బీసీ కులాలలో ఎవరైనా మృతి చెందితే అంతక్రియలకు చేయూత,అనాథ పిల్లలకు చేయూత వంటి కార్యక్రమాలు బీసీ కులాల ఐక్యవేదిక ద్వారా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

బీఎల్యేలతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో బీఎల్ఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బీఎల్ఏ, క్లస్టర్ ఇన్చార్జ్ లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు సమీక్ష సమావేశం నిర్వహించిమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 2 ఇంచార్జ్ పులిమి శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ లు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

పేదల బియ్యం తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-చౌడేపల్లి : పిడిఎస్ బియ్యం దేశవ్యాప్తంగా కేంద్రం ఇస్తుంటే ఆ బియ్యం పక్కదారి పట్టించి అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిపై అధికారులు కఠనచర్యలు తీసుకోవాలని ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేశారు. పిడి ఎస్ బియ్యం తరలింపుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి 5 కిలోలచొప్పున ఉచితబియ్యం పథకం కేంద్రం ఇస్తుంటే చాలామంది లబ్దిదారులు తక్కువధరకే అమ్మేస్తున్నారని వాపోయారు. ఉచితబియ్యం అమ్ముతున్న వారిపైకూడా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ శాఖ పట్టుబడిన రేషన్ బియ్యం ఎవరివద్ద కొన్నారో వారిపై ఒకరిద్దరిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. పునారవృతం అయితే రేషన్ బియ్యం రద్దుచేస్తే అమ్మకాలు పునారవృతం కాకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ అమ్మకాలకు తావుండదని తెలిపారు.విజిలెన్సు అధికారులు తూతూమంత్రంగా కాకుండా లైసెన్స్ లు రద్దు చేయాలని, సైకిల్, మోటారు, వాహనాలద్వారా కొనుగోలు చేసి తెచ్చి అమ్ముతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తుమ్మలగుంటలో 100 ఎకరాలు చెరువు ఆనవాళ్లు గల్లంతు

ఎమ్మెల్యే ఆహ్లాదం కోసం 100 కోట్లు తుడా నిధులు దుర్వినియోగం

రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ ఫైర్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రపంచంలో 7 వింతలు ఉంటే తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంటలో ఎనిమిదో వింత ఉందని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ అన్నారు.ఆదివారం ఆయన తన అనుచరులతో కలిసి అన్యాక్రాంతమైన తుమ్మలగుంట చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.తుమ్మలగుంటలో ఉన్న 100 ఎకరాలు చెరువును ఆనవాళ్లు లేకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంత ఎస్టేట్ లా తీర్చిదిద్దుకున్నారని ఆరోపించారు.కోట్లు రూపాయల ప్రజాధనాన్ని (తుడా నిధులు) దుర్వినియోగం చేస్తూ ఆయన ఆహ్లాదం కోసం సుందరీకరణ చేసుకుంటున్నట్లు మండిపడ్డారు.ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్నా చెరువులో పనులు కొనసాగుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చెరువు రక్షణ కోసం పది రోజుల క్రితం ఆమరణ నిరహార దీక్ష చేపట్టితే ,రెండు రోజుల తర్వాత ఆర్డీవో,ఎంపీడీవో,ఎమ్మార్వో వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారని అన్నారు. అయినా కూడా స్పందన లేక పోవడంతో వాస్తవాలు ప్రపంచానికి తెలియజేయడానికి మీడియాను తీసుకువచ్చానన్నారు.ఈ ప్రాంతానికి సామాన్యులు, పాత్రికేయులు రావాలన్నా భయపడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు.చెరువు సుందరీకరణ పేరుతో వందల కోట్లు ఎలా దుర్వినియోగం చేస్తున్నారో చూడాలని కోరారు.భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి కూడా దిక్కులేని పరిస్థితుల్లో ఉంటే ఈ దుర్మార్గం ఏమిటని చెరువులు కనుమరుగైతే భవిష్యత్తు తరాలు పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు.ఇక్కడ జరుగుతున్న పనులు వెంటనే నిలిపివేయాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు.బాధ్యుడైన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని, చెరువును చెరువుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.చెరువులో పెట్టిన వందల కోట్లతో ఎక్కడైనా చిన్న పరిశ్రమ స్థాపించి ఉంటే ఉద్యోగాలు లభించేవని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా అధికారులు స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని హెచ్చరించారు.

64 లక్షల నగదు 111గ్రాముల బంగారం సీజ్

విశాలాంధ్ర-చిల్లకూరు: బూదనం టోల్ ప్లాజా వద్ద శనివారంరాత్రి, ఆదివారంఉదయం చిల్లకూరు పోలీసులు జరిపిన అకస్మిక తనిఖీలలో 64 లక్షల నగదు మరియు 111 గ్రాముల బంగారు చైను సీజ్ చేయడం జరిగింది. ఎలక్షన్ కోడ్ ఇంకా విడుదల కాకపోయినప్పటికీ , జిల్లా పోలీసుఅధికారులు యంత్రాంగం, ప్రతి విషయంలోనూ సిద్దం గా ఉండి, తగు చర్యలు తీసుకుంటున్నట్టు కనపడుతూ ఉంది. డిఎస్పీ సూర్యనారాయణరెడ్డి, రూరల్ సిఐ వేణుగోపాల్రెడ్డి, ఎస్ఐ అంజిరెడ్డి తమ సిబ్బందితో సంసిద్ధంగా ఉండటం గమనార్హం.

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్వే నెం. 15/20, గసికపల్లె గ్రామం, శాంతిపురం మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, వద్ద గల కలర్ గ్రానైట్ మైన్‌ను **M/s**, జై గ్రానైట్స్ విస్తీర్ణం 2.0 హెక్టార్లలో కలర్ గ్రానైట్ మైన్ను అభివృద్ధి చేయబడుచున్నది. జిల్లా ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (DESIAA) ఆర్డర్ నెం. DEIAA/AP/CTR-06/2016-4 తేది. 04-08-2016చే పర్యాపరణ క్లియరెన్స్ ఇవ్వబడినది. సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాలుష్య నియంత్రణ సంస్థలో లభించును.

సం/- **M/s**, జై గ్రానైట్స్

మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో
స్టేట్ లెవల్ ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - గంగవరం : విద్యార్థులలోని సృజనాత్మకత, శాస్త్రీయ పరిశీలనాశక్తి, మరియు వినూత్న ఆలోచన,అనేవి ఒక సమస్యకు దారి చూపిస్తుంది పరిష్కారం ,దీనికి వేదికే ఇన్స్పైర్ మనక్ ప్రాజెక్ట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు ఆదివారం తెలిపారు. ఈనెల 11వ తేదీ నుండి నుంచి 13వ తేదీ వరకు గంగవరం మండలం లోని మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో జరగబోతోందన్నారు.ఇందులో భాగంగా ఈరోజు హైస్కూల్ గంగవరం పాఠశాలలో డిఈఓ దేవరాజులు ఆధ్వర్యంలో డివైఈవో చంద్రశేఖర్ గారు , వివిధ మండల ఎంఈఓలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం కొరకు డీఈఓ పలు సూచనలు ఇచ్చారు. డి ఎస్ ఓ రమణ వివిధ కమిటీలు నిర్వహించాల్సిన విధులు గురించి ఈ సమావేశంలో వివరించారు. అలాగే వివిధ మండలాల ఎంఈఓలు, అనుభవజ్ఞులు అయినటువంటి హెడ్మాస్టర్లు , ఎక్స్ డిఎస్ఓలు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి తిరిగి సమావేశం నిర్వహించడం కోసం 27 కమిటీ సభ్యులందరూ వారి వారికి అప్పగించిన బాధ్యతలను నిర్వహించాలన్నారు. 11వరాష్ట్ర స్థాయి ప్రదర్శనకు రాష్ట్ర అధికారులు జిల్లా అధికారులు అదేవిధంగా నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఢిల్లీ నుండి అబ్జర్వర్సు విచ్చేయుచున్నారు. పలమనేరులో అకామడేషన్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమం లో పలువురు అధికారులు పాల్గొన్నారు.

కమ్మకొత్తూరులో టీడీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరులో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విస్తృ తంగా ప్రచారం నిర్వహిం చారు. పచ్చ శ్రీనివాసులు నాయుడు, కృష్ణమ నాయుడు ఆధ్వర్యంలో కనీ వినీ ఎరుగని రీతిలో 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం జరిగింది. బొజ్జల రిషితారెడ్డి, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సోదరి పద్మకు భారీ క్రేన్ సహాయంతో గజ మాల వేసి స్వాగతం పలికారు. ప్రతి ఇంటా దుశ్శాలువలు, మంగళ హారతులతో స్వాగతించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుమార్తె పద్మ హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి తన తమ్ముడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబాకకు చెందిన చంద్రబాబు నాయుడు, సతీష్ నాయుడు, ప్రకాష్ నాయుడు, మణి నాయుడు, సుధాకర్ నాయుడు, కమ్మ కొత్తూరుకు చెందిన బాబు నాయుడు, రమేష్ నాయుడు, బలరాం నాయుడు, చిరంజీవి, దుర్గ, అశోక్, జయ, హరి రామ్, గురవయ్య, వాసు, శేఖర్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ కు అమావాస్య పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం లో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారిని ఆలయ అర్చకులు అత్యంత సుందరముగా అలంకరించారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి సుమారు 7000మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి తెలిపారు.వీరికి చైర్మన్ నాగరాజ రెడ్డి ,ఈ.ఓ చంద్రమౌళి,అధికారులు ఉచిత ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనం ఎస్సీ బాలుర హాస్టల్‌ను గాలికి వదిలేసిన వార్డెన్

విద్యార్థులు సంఖ్య 51 మంది గాను నలుగురే -పదో పరీక్షలు వార్డెన్‌కి గుర్తుకు రాలేదా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణవనం మండల కేంద్రంలోని ప్రభుత్వం గుర్తించే బడిన ఎస్సీ బాయ్స్ హాస్టల్ చాలాకాలంగా ఈ హాస్టల్లో గతంలో ఉన్నటువంటి వార్డెన్ క్రమశిక్షణ కలిగి ఉండేవారు క్రమశిక్షణ కలిగి విద్యార్థులు ఎక్కువ సంఖ్యల్లో ఉండేవారు అయితే ఇప్పుడు ఈ వార్డెన్ రాను రాను రాజు గుర్రం గాడిద అయినట్టు ఓ ఘాట్లో పడ్డాయి జిల్లా అధికారులు ఎస్సీ హాస్టల్ పైన తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే ఇక్కడ విధి విధానాలు చేస్తున్న వార్డెన్ లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు విద్యార్థి తల్లిదండ్రులు ఎంతో ఆశతో మా బిడ్డల భవిష్యత్తు బాగుంటాయని ఎస్సి హాస్టల్ లో చేర్పిస్తే వార్డెన్ మాత్రం పట్టించుకోకుండా వారిని గాలికి వదిలేశారు వారు బిడ్డలేమో పెద్ద పెద్ద కార్పొరేట్ స్కూల్లో చదువుతున్నారు నిరుపేదలైన వారు విద్యార్థులు తమ ప్రభుత్వ హాస్టల్లో చదువుకోవాలి అనుకున్న సమయంలో ఇక్కడ ఉన్న వార్డెన్ ఏం మాత్రం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించకుండా కనీస వసతులు కూడా లేకుండా అవస్థ పడుతున్నారు ప్రధానంగా బాత్రూం కానీ స్నానం గదులు మరమ్మతుకు గురై చాలా కాలమవుతున్నాయి విద్యార్థులకు మెనూ ప్రకారంగా పట్టడం లేదు ప్రభుత్వం చూస్తున్న నిధులను స్వాహా చేసి వారు బ్యాంకు ఖాతాలో నింపుకుంటున్నారు ఎస్సీ హాస్టల్లో బాత్రూములు గదులు సక్రంగా లేకపోవడం వల్ల పాములు బెడదలు రాత్రిపూట వస్తుందని భయం ఆందోళన కు గురవుతున్నారుని వారు వాపోతున్నారు ఎ ఎస్ డబ్ల్యు తమరు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేకపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులు భవిష్యత్తు కొరకు కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి నాణ్యమైన మెనూ ప్రకారంగా ఆహారం అందించాలని ఆయన ఆశయాన్ని తుంగలో తొక్కుతున్నారని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు సంబంధించిన జిల్లా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు

పంచాయతీ పారిశుధ్య కార్మికులకు
దేవాంగ సంక్షేమ సంఘం నూతన వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు పంచాయతీ పారిశుధ్య కార్మికులు పలువురికి రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నూతన వస్త్రాలను వితరణ చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం,సత్యవేడు దేవాంగ వార్షికోత్సవమును పురస్కరించుకొని ఆదివారం సత్యవేడు పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో దేవాంగ సంక్షేమ సంఘం అనుబంధ మహిళా విభాగం ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు మన్నే సోమశేఖర్,మన్నే సుజాతలు పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర దేవాంగ సంక్షేమ ఉపాధ్యక్షుడు మన్నే ముద్దు శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మన్నే సుజాత మాట్లాడుతూ సత్యవేడు దేవాంగ స్వామి అధ్యక్షుడు జక్కల పాండురంగయ్య,ప్రధాన కార్యదర్శి యారాశి మురళీకృష్ణ సూచన మేరకు వస్త్రాలు వితరణ చేయడం జరిగింది అన్నారు.మహిళల సాధికారత కోసం దేవాంగ సంక్షేమ సంఘం చేయూతనిస్తుందన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వాలు కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు.వీటిని మహిళా మణులు సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ సంఘం కార్యవర్గ సభ్యులు నాప కుమార స్వామి,రాష్ట్ర మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు,తిరుపతి జిల్లా ప్రతినిధి మన్నె నటరాజ్,సచివాలయం కార్యదర్శి హరీష్,సిబ్బంది రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

రాజు ఆరోగ్యం ఎలా ఉంది

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమలలో ఆదివారం టిటిడి పాలక మండలి మాజీసభ్యులు ఎన్టీఆర్ రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునేందుకు నందమూరి తారక రామారావు కుమారుడు నందమూరి మోహన్ కృష్ణ వారి కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ రాజు ఇంటికి వచ్చి రాజు ఆరోగ్యం ఎలా ఉంది అని యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేయడంతో పాటు కొద్దిసేపు రాజకీయాల గురించి ముచ్చటించారు.

మూలన పడుతున్న డీజిల్ ఇంజిన్లు

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లో ఒకప్పుడు విద్యుత్ లేకపోయినా బావులనుండి నీటిని తోడటానికి ,ఏదైనా గానుగ ఆడట్కానికి,విత్తనాలనుండి నూనె తీయ్యడానికి గతం లో డీజిల్ ఇంజన్లు వాడేవారు.ఐతే ప్రస్తుతం అన్నీ విద్యుత్ మోటార్లు వచ్చేశాయి కాబట్టి ప్రస్తుతం డీజిల్ ఇంజన్లు వాడేవారు కనుమరుగయ్యారు.ఐనా చౌడేపల్ని కి కూత వేటదూరంలో కనూ డీజిల్ ఇంజన్లు ఉపయోగించి నూనె తీయడం జరుగుతుంది.ఈ సందర్భంగా అక్కడ గల పెద్దాయన్ను మా దినపత్రిక విలేకరి అడగ్గా నవ్వుతూ ఇప్పుడు ఎవరు వాడుతారండి ఇలాంటివి అంతా టెక్నాలజీ పెరిగిందని చెప్పారు.

టీడీపీలోకి వలసల జోరు
వైసీపీ వీడిన 100 కుటుంబాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం తనపల్లి క్రాస్ లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం పాడిపేట పంచాయతీ పాడిపేట గ్రామం,పాడిపేట హరిజనవాడ, గోవింద పురానికి చెందిన 100 వైసీపీ సానుభూతి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, పులివర్తి నాని పోరాట పటిమ మమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని కొత్తగా పార్టీలో చేరిన వారు అన్నారు.వైసీపీ ప్రభుత్వ విధానాలు నచ్చడం లేదని, టీడీపీతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని భావించి పార్టీలో చేరామన్నారు. పులివర్తి నాని విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం పులివర్తి నాని కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

అద్దంకి సభకి బయల్దేరిన వైకాపా నేతలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అద్దంకిలో ఏర్పాటుచేసిన నేను సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమానికి దొరవారి సత్రం వైకాపా నేతలు ఆరు బస్సుల్లో 100 కారులో బయలుదేరారు. ఆదివారం వెయ్యి మంది వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో సుల్లురుపేట చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నేను సిద్ధం సభకు దొరవారిసత్రం మండల కేంద్రంలో జెండా ఊపి బస్సులు,కారులు వదిలారు.వీరితో పాటు మండల కన్వీనర్ ఈ శ్రీనివాసులు రెడ్డి, వైకాపా నేతలు రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, మునస్వామి నాయుడు,పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నియామక పత్రం అందించిన సుగుణమ్మ

విశాలాంధ్ర - తిరుపతి: నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ నివాసం వద్ద ఈరోజు తిరుమల కమిటీ నియామక పత్రం సుగుణమ్మ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ కార్యక్ర మానికి క్లస్టర్ ఇంచార్జ్ శ్రీధర్ వర్మ, తిరుపతి నగరపార్టీ అధ్యక్షులు చినబాబు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ,దంపుర్ భాస్కర్ యాదవ్, బిజి కృష్ణ యాదవ్ ,తిరుమల నగర పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్, తిరుమల ప్రధాన కార్యదర్శి శివ షణ్ముగం, కేశవులు,తిరుమల యువత అధ్యక్షులు రాఘవ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : తడ శ్రీకాళహస్తి రహదారి యందు మండలంలోని ఎన్టీఆర్ నగర్ వద్ద ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగిందని పోలీసుల సమాచారం పోలీసులు కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి బుచ్చినాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన బాలాజీ శ్రీ సిటీ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు వరదయ్యపాలెం మండలం కడూరు గ్రామానికి చెందిన వృద్ధులు వీరస్వామి బి ఎన్ కండ్రిగ మండల ఎన్టీఆర్ నగర్ కెటి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా బాలాజీ విధులకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ద్విచక్ర వాహనం వృద్ధుడుకి ఢీకొనడంతో దీంతో వేరే స్వామి బాలాజీలకు తీవ్రమైన రక్త గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వైద్య కోసం తరలించుగా వీరస్వామి మృతి చెందాడు బాలాజీ మెరుగైన వైద్యం కోసం తిరుపతి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు జరిగిన సంఘటనపై ఎస్సై వెంకట నరసింహ కేసు నమోదు చేసి దర్యాప్తు

యువత రాజకీయాల్లోకి రావాలి:మాజీ మంత్రి

విశాలాంధ్ర - పలమనేరు :నేడు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితుల దృష్ట్యా యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి అభిప్రాయపడ్డారు. పలమనేర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన సమక్షంలో వైకాపాకు చెందిన పలువురు యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికైనా పార్టీ కండువాలను వేసి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలో నెలకొన్న క్లిష్టపరిస్థితుల ఆధారంగా అధినేత చంద్రబాబు నాయుడు గారు పొత్తు నిర్ణయం తీసుకున్నారన్నారు.వైసీపీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు అందరు కలిసి పోటీ చేయనున్నాయన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడి అప్పులాంధ్ర ప్రదేశ్గా జగన్ రెడ్డి ప్రభుత్వం మార్చిందన్నారు. కులంతో సంబంధం లేకుండా బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు జగన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగాయని వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డిలుగా మారిందన్నారు.బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిందని మొన్న జరిగిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైందన్నారు.ఇంత అరాచక జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జగన్ తన పాలనతో అప్పుల కుంపటిగా మార్చిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరంగా ముందుకు సాగాలంటే విజన్ ఉన్న బాబు నాయకత్వాన్ని అందరూ బలపరచాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఆర్వి బాలాజీ, కిషోర్ గౌడ, ఆర్.బి.సి కుట్టి, గిరిబాబు , వీరప్ప, అబ్దుల్లా, నెల్లిపట్లకు చెందిన నాగరాజు, జయన్న, రమేష్,మునస్వామి, విల్వనాద్, ఉపేంద్ర, లోకనాథ్ రెడ్డి, సురేష్,చంద్ర, తిప్పారెడ్డి, చిట్టిబాబు, గోపి నాయుడుతదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో. బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల కు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు దయానంద గౌండర్, హేమగిరి, జగదీష్, యుగంధర్, దాము, భరత్, కుమార్, అక్రమ్,రాజా,శివాజీ, సుమన్, గణపతి,చరణ్,మధు, సోము, సూర్య, రమణ,ఢిల్లీ, వినాయక, నరసింహులు, హర్ష, శివ, శశిధర్,బాబు, గురునాథ్, హరి,మోహన్, జగన్నాథం,వెంకటేష్, తేజ, యువరాజ్,నూర్, షబ్బీర్ తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.పలమనేర్ పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందినకిషోర్,ప్రవీణ్, విష్ణు, నాని, గణేష్, అభి,బాలు, సురేష్, ప్రవీణ్, వసంత్, ధనుష్, భరత్, మనోజ్, రాజా, లోహిత్, అంజి,టీను, సంతోష్,దుర్గ,,జ్ఞానేశ్వర్, సిద్దు, లోకి, పవన్, కుప్ప, మురళి, కార్తీక్,శేఖర్,సుధా, చరణ్, వెంకటేష్, శ్రీకాంత్, హరి, సుబ్రహ్మణ్యం, హేమంత్, గిరి, అబ్బాస్, కరీం,అల్తాఫ్, గని, ఇర్ఫాన్ తదితరులు మాజీ మంత్రి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

మతతత్వ రాజకీయాలతో

మహిళల జీవితాలు ప్రమాదంలో పడ్డాయి

విశాలాంధ్ర-వెంకటగిరి: మహిళా దినోత్సవ సభలో స్త్రీవిముక్తి సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.అజిత మహిళల హక్కుల సాధనకు, పోరాటాలకు చిహ్నంగా మార్చి 8ని అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంగా నిర్వహించాలని 1910 లో ప్రముఖ సోషలిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ పిలుపు నివ్వడంతో ఆనాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని స్త్రీవిముక్తి సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె. అజిత తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని కాళహస్తి శేషయ్య స్మారక గ్రంథాలయంలో స్త్రీవిముక్తి సంఘటన ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరల పెరుగుదలతో అన్ని నిత్యావసర సరుకులు ఆకాశాన్నంటాయని ధరలను నానాటికీ పెంచుతున్న కేంద్రపాలకులు ప్రజల్లో వ్యతిరేకత రాకుండా ఉండడం కోసం మతతత్వ రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని ఆమె విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక అనేక చోట్ల మతం పేరిట సాగిస్తున్న దాడులతో కుటుంబాలు వీధిన పడ్డాయని ప్రధానంగా మహిళలే బాధితులుగా మిగిలారని అన్నారు. గతంలో మహిళలు పోరాడి మద్య నిషేధం సాధిస్తే క్రమంగా పాలకులు నిషేధానికి తూట్లు పొడిచి ఏరులుగా పారిస్తున్నారని దీనితో కుటుంబాలు గుల్లవుతున్నాయని మద్యం అమ్మకాలను పూర్తిగా ఆపాలని డిమాండ్ చేశారు. మార్చి 8 స్ఫూర్తితో మహిళలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.సభలో మహిళా విద్య కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు.కార్యక్రమానికి స్త్రీ విముక్తి సంఘటన సభ్యురాలు రిషిత అధ్యక్షత వహించగా ఎస్.ఝాన్సీ, మహిళా న్యాయవాదులు బి. సునీత,జి.కృష్ణప్రియ తదితరులు ప్రసంగించారు. మహిళల సమస్యలపై పాటలు పాడారు.

భక్తులతో పోటెత్తిన కొత్త వీరప్పల్లి యోగ నందీశ్వర ఆలయం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండల సమీపంలోని కొత్త వీరప్పల్లి గ్రామాన వెలసిన యోగ నందీశ్వరాలయం నందు ఆదివారం రోజు కూడా నందీశ్వరుని దర్శనం చేసుకున్నారు ప్రధాన అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ప్రతి ఏడాది శివరాత్రి రోజున భాస్కర్ రాజు హారిక దంపతులు చేయి తొలి పూజ అందుకుంటున్నారు ఈ పూజలో వీరప్పల్లి గ్రామస్తులు అందరూ పాల్గొంటారు.

కలలకు రెక్కలు పథకం

పేద, మధ్య తరగతి ఆడబిడ్డలు ఉన్నత చదువులు చదివే అద్భుత అవకాశం

తెలుగుమహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కలలకు రెక్కలు పథకం ద్వారా పేద, మధ్య తరగతి ఆడబిడ్డలు ఉన్నత చదువులు చదివే అద్భుత అవకాశం తెలుగుదేశం-జనసేన ఉమ్మడి పార్టీ కల్పిస్తున్నదని తెలుగుమహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందడుగు వేసి కలలకు రెక్కలు" అనే పేరుతో సరికొత్త పథకం తీసుకురావటం జరిగిందన్నారు. ఇంటర్ పూర్తి చేసిన మహిళలు ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకోవటానికి అర్హులు అన్నారు. నమోదు చేసుకున్న మహిళలు తీసుకొనే బ్యాంకు లోన్ కు తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం హామీ వహిస్తుందని, వడ్డీని కూడా టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెలిస్తుందని, అర్హత కల్గిన మహిళలు దేశంలో ఎక్కడైనా నచ్చిన ప్రొఫెషినల్ కోర్సు లలో చేరవచ్చునన్నారు.ఇది మహిళా ప్రభుత్వమని, మహిళలు ఆర్థికంగా బలపడా లంటే టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వానికే సాధ్యమని, కాబట్టి రాబోయే ఎన్నిక లలో టీడీపీ-జనసేన కి మహిళలు మద్దత్తు తెలిపి, రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చారని చెప్పారు. ఏపీలో మహిళలకు వృత్తిపరమైన విద్యకుమార్గాలను అందించడంతో పాటు వారికి మరింతఉపాధి అవకాశాలు కల్పించడంఈపథకం ప్రధాన లక్ష్యమని, ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేం దుకు అర్హులు అన్నారు. రాష్ట్రంలోని ఏ ఆడబిడ్డ కూడా ఆర్థిక పరిస్థితుల కార ణంగా తమ కలలతో రాజీ పడకుండా వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ఈ పథకం అడుగులు వేయిస్తుందని, ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ లోన్ కు తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని, ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందని, ఈ పథకం ద్వారా ఏ తెలుగింటి ఆడబిడ్డ కూడా నిధుల కొరత కార ణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ పథకం కింద అర్హత ఉన్న మహిళలందరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సు లను అభ్యసించవచ్చునని పేద నిరుపేద ఆడబిడ్డలు అందరూ కూడా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఈ వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని తద్వారా పేద మధ్యతరగతి ఆడబిడ్డలు ఉన్నత చదువులు చదివి వారి కలలను సాకారం చేసుకోవాలని కోరారు.

నిత్యన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నిత్యాన్నదానం పథకమునకు రెండు లక్షల రూపాయలను భక్తులు విరాళంగా అందించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకి నిత్యాన్నదానం పథకానికి మన్యం మామిడిపల్లి వాస్తవ్యులు ఎం.పద్మ, లత విజయకుమార్లు 1,00,020 రూపాయలను, శ్రీకాళహస్తి తొట్టంబేడు వాస్తవ్యులు హెచ్.శ్రీనివాసరావు, హెచ్.ప్రమీల కుటుంబ సభ్యులతో కలిసి నిత్యాన్నదాన పథకానికి 1,00,020 రూపాయలను శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి అందజేశారు. ఇరువురి దాతలకి ధర్మకర్తల మండలి అధ్యక్షులు స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వారి కుటుంబ సభ్యులందరూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర

యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఆలయ అర్చకులచే వేదమంత్రాలతో ఆశీర్వాదం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏపీఆర్ఓ శ్రీనాథ్, పట్టణ ప్రముఖులు వెంకటేష్, బాల తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించండి:అభ్యుదయ వేదిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అభ్యుదయ వేదిక ప్రతినిధులు కోరారు. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆది దంపతుల కల్యాణం రోజున బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్నందున అభ్యుదయ వేదిక తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రాలు విడుదల చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అభ్యుదయ వేదిక సభ్యులు మాట్లాడుతూ భారతదేశం విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అన్నారు. ఎక్కువ భాగం హిందువులు నివసిస్తున్నందున ఆ మత సాంప్రదాయాల ఒరవడి ఎక్కువన్నారు. మన దేశంలో బాల్య వివాహాలు విచ్చల విడిగా జరుగుతున్న సందర్భంలో రాజారాం మోహనరాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి సంఘ సంస్కర్తలు వాటిని అరికట్టడం కోసం నాటక, సాహిత్య రూపేణా ప్రజల్లో గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. భారత ప్రభుత్వం తెచ్చిన బాల్య వివాహాల నిరోధక చట్టం 2006లో తెచ్చిందన్నారు. 2007 ఏడాది నుంచి ఈ చట్టం అమలు చేస్తున్నారన్నారు. యునిసెఫ్ మార్గదర్శకాల ప్రకారం యువతికి 18ఏళ్లు... యువకుని 21ఏళ్లు నిండిన తరువాతనే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాల వలన ఆరోగ్యపరంగా ఇబ్బందికరమైన పరిణామాలు ఉంటాయన్నారు. బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందన్నారు. ఆ వివాహం రద్దుచేసే అధికారం జిల్లా కోర్టుకు ఉంటుందన్నారు. బాల్యవివాహాలకు దూరంగా ఉండడం సమాజానికి శ్రేయస్కరమని అభ్యుదయ వేదిక సభ్యులు అభిప్రాయపడ్డారు. ఆరోగ్య, ఆనంద సమాజం నెలకొల్పాలంటే బాల్యవివాహాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గురవయ్య, నాయకులు రామచంద్రయ్య, కాలయ్య, కత్తి రవి, మల్లి, వినోద్, సురేష్, నవీన్, ముని చంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కైలాసానికి కల్యాణ శోభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కైలాసానికి కల్యాణ శోభ సంతరించుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు అందజేసిన పట్టు వస్త్రాలను ధరించి గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి గజ వాహనం పైనా... జ్ఞానప్రసూనాంబదేవి సింహ వాహనం పైనా అధిరోహించి పెండ్లి మండపానికి బయలు దేరారు. ఆదిదంపతుల కల్యాణం కోసం పెండ్లిమండపం ముస్తాబైంది. ఈ కల్యాణ వేడుకలు తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలి వచ్చారు.శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం వేకువ జామున 3గంటల ప్రాంతంలో ఆది దంపతుల కల్యాణం నిర్వహించాలని ఆలయ పండితులు ముహూర్తం నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి గంగాభవానీ సమేత పరమశివుడు, జ్ఞానప్రసూనాంబ అమ్మవారి ఉత్సవ మూర్తులను అలంకార మండపంలో స్వర్ణాభరణాలతో అలంకరించారు. ఆలయ పురోహితులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం రాత్రి 11గంటల ప్రాంతంలో గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని గజ వాహనం పైనా... జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని సింహ వాహనం పైనా అధిష్టింప చేసి పెండ్లిమండపం వద్దకు తీసుకొచ్చారు. స్వర్ణాభరణాలు ధరించి... గజ. సింహ వాహనాలపై ఊరేగుతూ విద్యుత్ దీప కాంతుల వెలుగుల్లో ధగధగ లాడుతున్న శివపార్వతులను చూసి భక్తులు పరవశించి పోయారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు మోగుతుండగా... పదాతి దళాలు ముందు నడుస్తుండగా స్వామి, అమ్మవార్లు పెండ్లిమండపం వద్దకు చేరుకున్నారు. అర్ధరాత్రి తరువాత శివపార్వతుల పెళ్లితంతు ప్రారంభమైంది. స్వామి, అమ్మవార్ల కల్యాణ ఘడియలో పెళ్లి చేసుకునేందుకు పలు జంటలు తరలి వచ్చాయి. కాగా వందల సంవత్సరాలుగా ఈ కల్యాణ మహోత్సవానికి ఉభయదారులుగా కైకాల వంశస్తులే ఉంటూ వస్తున్నారు. ఈ వంశానికి చెందిన తిరుపతి జిల్లా చెంబేడు గ్రామంతో పాటు 14 గ్రామాలకు చెందిన ప్రజలు ఉభయదారులు. అలాగే తమిళనాడులోని తిరుత్తణి ప్రాంతానికి సెంగుందర్, కులవెళ్లుత్తూరు, మరబినార్ కులాలకు చెందిన వారు అమ్మవారి తరఫున ఉభయ దారులుగా ఉంటున్నారు.

ప్రతి మహిళా కలలకూ రెక్కలు పథకంలో రిజిస్టర్ చేసుకోండి

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరి పట్టణములోని పార్టీ కార్యాలయంలో జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో భాగంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ప్రతి పేద విద్యార్థినిలు, మహిళలు, ఉన్నత విద్యాను అభ్యసించి తద్వారా మంచి ఉద్యోగాలలో స్థిరపడే విధంగా వాళ్లకు "కలలకూ రెక్కలు పథకం" ద్వారా బ్యాంకుల నుంచి లోన్లు ఇప్పించి వారిని ఆదుకొనే విధంగా రాబోయే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం తీసుకుంటుందని నియోజకవర్గ టీడీపీ, జనసేన మహిళ నాయకులత సమావేశంలో నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.

మహిళాభ్యుదయమే- సమాజ అభ్యుదయం

విశాలాంధ్ర -చిత్తూరు: మహిళా అభ్యుదయమే సమాజ అభ్యుదయమని ప్రముఖ రచయిత్రి ఎం ఆర్ అరుణకుమారి తెలిపారు. ఆదివారం చిత్తూర్ నగరంలోని స్థానిక విజయం డిగ్రీ కళాశాలలో మన సంస్కృతి కళాసంస్థ (తిరుపతి) చిత్తూరు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి సరైన ఆరోగ్య వాతావరణం పాలకులుకల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. విషయాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వల్లేరు హరినాయుడు, ఆత్మీయ అతిథులుగా శైలజ , శ్యామలాదేవి గౌరవ అతిథులు అమ్మబడి పద్మనాభ నాయుడు, సీఎన్ చంద్రశేఖర్ విశిష్ట అతిధి ఎం త్యాగరాజు నాయుడు పాల్గొన్నారు. మహిళాభి వృద్దే సమాజ అభివృద్ధి అని ఇంటి బాధ్యతల నుండి ఇంటి బయటవివిధ రంగాలలో తమ బాధ్యతలను అంకిత భావంతో పనిచేస్తూ రాణిస్తూ ఉన్నారని వారు మరింత రాణించడానికి అన్ని వర్గాల నుండి సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత అటు పాలకపక్షాలపైన ఇటు సమాజం పైన ఉన్నదని హాజరైన వ్యక్తులు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన మహిళా మణులు 17 మందిని శాలువలు జ్ఞాపకలతోమన సంస్కృతి కళా సంస్థ అధ్యక్ష , కార్యదర్శులు రంగాని సహదేవ నాయుడు కలకట రెడ్డెప్పలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

పేద బలిజ విద్యార్థులకు స్కాలర్షిప్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుచానూరులోని సంస్కృతి జూనియర్ కాలేజీ నందు ఆప్టా (అమెరికన్ ప్రోగ్రెస్సివ్ తెలుగు అసోసియేషన్) ద్వారా తిరుపతి జిల్లా లోని పేద బలిజ విద్యార్థులకు (35 మందికి)స్కాలర్షిప్ ద్వారా సుమారు రూ. 5.60 లక్షల విలువ గల చెక్ లను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి, మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ భారతి, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ మరియు పీ. జీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. నారాయణమ్మ, ఎస్వీ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాజీ డీన్ హరిబాబు, బిసినెస్ మెన్ కొట్టే రాజగోపాల్, పద్మావతి విద్యా సంస్థల ఛైర్మన్ సులోచనమ్మ, బోత్ హాస్పిటల్స్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, చైర్ పర్సన్ వంశీ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డా. మురళి కొణిదిన, శ్రీనివాసులు అరిగెల, మెండ్రి చిరంజీవి, తోట మధు, రెడ్డి బాబు, కిరణ్ , సుమన్ వీరిశెట్టిల ఆధ్వర్యంలో నిర్వహించారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని, 12వ వార్డ్, మల్లమ్మ గుడి వీధి, అయ్యప్ప స్వామి గుడి వీధి, చింతమాను వీధుల నందు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, శంఖారావం ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలు కరపత్రముల రూపంలో ప్రజలకు అందజేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి వారికి వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంఛార్జీలు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్, అనుబంధ విభాగ కమిటీ, పట్టణ కమిటీ, అనుబంధ విభాగ కమిటీ, స్థానిక వార్డ్ కమిటీ నాయకులు, పట్టణ యువత,నాయకులు, జనసేన నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రశాంత నిర్వహణకు కేంద్ర బలగాల కవాతు:సిఐ

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు నియోజకవర్గం నందు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు కేంద్ర బలగాల రాక. పోలీసు బలగాలతో పలమనేరు వీధుల యందు ఆదివారం కవాతు ప్రదర్శన నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు వీరు రావడం జరిగినదని, ఈ కవాతు ప్రదర్శన ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఎన్నికల నిర్వహణ పట్ల నమ్మకం, ఆత్మవిశ్వాసం నింపుట కొరకేనని మరియు ఎన్నికల ప్రక్రియ నందు అసాంఘిక కార్యకలాపాలకు విచ్చినకర శక్తులకు ముందస్తు హెచ్చరిక జారీ చేయుట కొరకే, ఈ కవాతును నిర్వహిస్తున్నట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు.ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని, నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలి. సమస్యాత్మక పట్టణం గ్రామాల నందు నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎస్సై సహదేవి, కేంద్ర బలగాలు కమాండర్ డి.ఎస్.పి వివేక్, పలువురు ఎస్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కృపా లక్ష్మి ని సన్మానించిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - కార్వేటినగరం : వీడు నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని పుత్తూరు లోని స్వగృహములో కొల్లాగుంట మాజీ సర్పంచ్ మునికృష్ణ, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, సర్పంచ్ గాంధీ ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తెను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటావని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరూ ఐకమత్యంగా ఉంటూ కృషి చేస్తామన్నారు.

జిల్లా కార్యదర్శి,కో - కన్వీనర్లను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పలమనేరు : వైఎస్ ఆర్సీపీ నూతన జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎన్.సోమ చంద్రారెడ్డి,నియోజకవర్గ కో-కన్వీనర్ గా విద్యాసంస్థల అధినేత కృష్ణమూర్తిరెడ్డిలు నియమితుల వడంతో స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ అభినందించారు. వీరిరువురినీ నియమిస్తూ ఇటీవల చిత్తూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ భరత్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భమును పురస్కరించుకొని స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి ఎన్.సోమచంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నూతన నియోజకవర్గ కో- కన్వీనర్ కృష్ణ మూర్తిరెడ్డి మాట్లాడుతూ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మరణించిన పిదప వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి తాము నడుపుతున్న మధు, వాణీ విద్యాసంస్థలలో పేద విద్యార్థులకు సహాయ సహకారములు అందిస్తున్నామన్నారు. ఆయన రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన 108,104, విద్యార్థులకు ఫీజ్ రీఇంబర్సమెంట్ వేలాది మందికి ఎంతగానో తోడ్పాటును అందించాయన్నారు.కాగా నూతనంగా పదవులు పొందిన సోమచంద్రారెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి లు ఎమ్మెల్యే వెంకటేగౌడాను దుశాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,బాలాజీ కో- ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.ఎస్.బోస్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,టౌన్ కన్వీనర్ ఎస్.కే. ఎస్.జాఫర్,గంగవరం మండలం కన్వీనర్ మోహన్ రెడ్డి,అభిమానులు కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగభూషణం లతో పాటు ప్రజా ప్రతినిదులు,మునిసిపల్ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలే కోసమే ఎన్డీయేలో చేరిక

స్వచ్ఛందంగా వలసలు పార్టీకి శుభపరిణామం - పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయే కూటమిలో చేరడం జరిగిందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్ర గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. ఆదివారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన తిరుపతి రూరల్ మండలం, యోగిమల్లవరంలో పర్యటించారు.పులివర్తి నాని ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసు కున్నారు. సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ అన్యాయాలు, నియంతృత్వ పోకడలతో వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు యోగిమల్లవరంకు చెందిన వైసీపీ నేత పెరుమాళ్, ఎంపిటిసి మహేశ్వరి తెలిపినట్లు ఆయన చెప్పారు.నాపై నమ్మకంతో టీడీపీలో చేరిన పెరుమాళ్,మహేశ్వరి వారి అనుచరులకు నా కృతజ్ఞతలు తెలిపారు.స్థానికంగా ఉన్న డ్రైనేజీ,ఇంటి స్థలాలు,నిరుద్యోగ సమ స్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ,జనసేన ఎన్డీయే లో చేరడం జరిగింది.2014లో టీడీపీ, జనసేన,బిజెపి కలయిన చారిత్రాత్మకమైనది. అప్పుల్లో ఉన్న ఏపీని ఆదుకోవాలంటే బిజెపితో కలిసి ప్రయాణించాల్సిన అవసరం ఉంటుంది. బిజెపికి సపోర్ట్ చేస్తూ ఏపీకి రావాల్సిన పరిశ్రమలు, బడ్జెట్, పోలవరం ప్రాజెక్టు నిధులు కోసం చంద్రబాబు పోరాటం చేస్తారని పులివర్తి నాని తెలిపారు.టీడీపీ,జనసేన,బిజెపి కూటమిని ఆదరించాలని కోరారు.అన్ని వర్గాలను సమానంగా చూసే పార్టీ తెలుగుదేశం పార్టీనేనని మరోసారి స్పష్టం చేశారు.చంద్రగిరిలో చెవిరెడ్డి కుటుంబ పాలనను సాగనంపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

సావిత్రి భాయి పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర - గంగవరం : తొలి మహిళ ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి తులసినాథంనాయుడు మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి అయిన సావిత్రిబాయిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, గోపాల్ రెడ్డి,హర్షిత పాల్గొన్నారు.

శ్రీ రామనామ స్మరణతో పులకించిన సప్తగిరులు

విశాలాంధ్ర - తిరుపతి: లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం జరిగిన 8వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తి సాగరంలో ముంచెత్తింది. ఉదయం 7 నుండి 9 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేసింది. అయోధ్యకాండలోని 26 నుండి 30వ సర్గ వరకు మొత్తం ఐదు సర్గల్లో 156 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహా మంత్రం లోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 181 శ్లోకాలను పారాయణం చేశారు.ధర్మగిరి వేద పాఠశాల పండితులు డా. కె.రామానుజా చార్యులు, అనంత గోపాలకృష్ణ, డా. మారుతి శ్లోక పారా యణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్ర పండితులు పాల్గొన్నారు.

సురుటుపల్లిలో రావణబ్రహ్మ వాహనంపై పార్వతీ పరమేశ్వరులు

ధ్వజాఅవరోహణంతో ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సత్యవేదు: సత్యవేదు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీకొండేశ్వర స్వామిస్వామి ఆలయంలో గత పది రోజులుగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిసింది. ఇందులో భాగంగా చివరి రోజు ఆలయంలో రావణ బ్రహ్మ వాహనంపై పార్వతీ పరమేశ్వరులు పురవీధుల్లో విహరించారు.మంగళ వాయిద్యాలు,వందలాది మంది భక్తుల మధ్య స్వామి వారు మాడ వీధుల గుండా ఊరేగారు.ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాలకు శ్రీ సిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి,మమత దంపతులు ఉభయ దారులు వ్యవహరించారు.వీరి తరపున శ్రీసిటీ జనరల్ మేనేజర్ భాను ప్రసాద్ రెడ్డి, సీనియర్ అకౌంటు అధికారి జనార్ధన్, సీనియర్ హెచ్ఆర్ శివకుమార్ రెడ్డి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అంతకుమునుపు ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలోని బృందం పంచామృతాలతో అభిషేకం నిర్వహించి వివిధ పుష్పాలను అలంకరించారు.అనంతరం దీపారాధన జరిగింది. బ్రహ్మోత్సవాలు భాగంగా ఆలయంలో వైభవ్వేతంగా త్రిశూల స్థానం నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు త్రిశూల స్థాన ప్రక్రియ కొనసాగింది.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్,రుద్రమూర్తి ,గణేష్ శర్మ,సతీష్ శర్మ తదితరుల బృందం తొలత నటరాజ స్వామి వారికి పంచా మృతాలతో అభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనం తరం ప్రాకారఉత్సవంలో భాగంగా నటరాజ్ స్వామి వారు మంగళ వాయిద్యాలు ప్రాకార ప్రదక్షణ చేశారు.తదనంతరం నటరాజస్వామి వారి అనుగ్రహంతో త్రిశూలానికి అభిషేకం జరిపిన తర్వాత త్రిశూల స్థానం ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది.ఇందులో భాగంగా ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి కుటుంబ సభ్యులు,ప్రధాన అర్చకుడు కార్తికేసన్,ఇతర అర్చకులు తదితరుల బృందం త్రిశూల స్థానం ఫక్రియ పూర్తయిన తర్వాత యాగశాల వద్ద త్రిశూలం ఉంచి అక్కడ ప్రదర్శించిన శివుని కలసాలు,నవగ్రహాలకు యధావిధిగా పూర్ణా హుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం యాగశాల వద్ద నుంచి కళాశాలను వాల్మీకేశ్వర స్వామి సన్నిధిలోకి తీసుకెళ్లడం జరిగింది.అనంతరం వాల్మీకేశ్వర స్వామికి,మరగదాంబిక అమ్మవారికి శ్రీ సూక్తంతో అభిషేకం నిర్వహించి సంప్రోక్షణం పూర్తి చేయడం జరిగింది. తదనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.అంతకు మునుపు ఆలయంలో ఉదయం 5 గంటలకు యాగశాల పూజ, ఉదయం 10 గంటలకు స్వామి అమ్మ వారిఉత్సవ మూర్తులకు అభిషేకం, సాయంత్రం నాలుగు గంటలకు శాంతి హోమం తర్వాత ధ్వజ అవరోహణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా చిత్రపటంతో ఆలయ అర్చకులను వారి స్వగృహానికి మంగళ వాయిద్యాలు మధ్య తీసుకురావడం జరిగింది. ధ్వజ అవరోహణ కార్యక్రమంతో గత పది రోజులుగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆలయంలో ముగిసింది.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కవితాసందీప్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర - గూడూరు : వైకాపా ప్రభుత్వ అవినీతి అక్రమ పాలన అంతమొదించేదుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. గూడూరు మండలంలోని విందూరు గ్రామంలో ఆదివారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మాతమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోలోని ప్రధానమైన అంశాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. జగన్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయి ఉన్నారని తెలిపారు. వైసీపీ రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని, జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీలను ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్టాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించే బాధ్యత బిజెపి కేంద్ర ప్రభుత్వ సహకారంతో జనసేన, టీడీపీలు తీసుకుంటాయని తెలిపారు. జనసేన, టీడీపీ పిటీసీ కే మోహన్, పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సహజ వనరులు, ఖనిజ సంపదని వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని, సైకో ప్రభుత్వాన్ని ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాలన్నారు. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయిలో సమన్వయంతో పనిచేసి ఉమ్మడి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విందూరు జనసేన నాయకులు మస్తాన్, శ్రీను, రవి, మౌలా, రూపేష్, భాస్కర్, రత్నం, మల్లిఖార్జున్, వెంకట రమణ, అభిలాష్, మహేంద్ర, పురుషోత్తం, చైతన్య, నవీన్, పవన్, రాము, శివ, వసంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి జడ్ పి హైస్కూల్ నందు చెన్నై శంకర్ నేత్రాలయ మరియు మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిభిరం జరపడమైనది.ఈ చికిత్సా శిభిరం నకు మండలం లోని ప్రజలు 67మంది హాజరయినారు.కంటి శస్త్ర చికిత్స నకు 36మంది ఎంపికయినారు వారికి ప్రఖ్యాతి గాంచిన చెన్నై శంకర నేత్రాలయ హాస్పిటల్ నందుఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుంది.వీరందరికి ఉచిత ప్రయాణం ,బోజనం,వసతి,మందులు అందజేయడం జరుగుతుంది. శస్త్ర చికిత్స లకు ఎంపికైన వారికి వారి సహాయకులకు ఈ రోజు మధ్యాహ్న భోజనం ,తాగునీరు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం లో శంకర నేత్రాలయడా,మురళి క్రిష్ణ,,డా,శ్రీనివాసులు, చంద్ర,చిన్నప్ప , తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 45వ వర్ధంతి

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి సం కీర్తనలను రాగి రేకుల నుండి పరిష్కరించి గ్రంథస్తం చేయడంతోపాటు వందల కృతులను స్వరపరిచిన సంగీత, సాహిత్య విద్వాంసులు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 45వ వర్ధంతి కార్యక్రమం మార్చి 11న సోమవారం జరుగనుంది. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమా చార్య కళామందిరంలో సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఉదయం 9 గంటలకు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ మార్గంలోని శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ విగ్రహానికి పుష్పాంజలి సమర్పిస్తారు.అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. ఆకెళ్ల విభీషణశర్మ అధ్యక్షతన జరుగనున్న ఈ కార్యక్రమంలో శ్రీ అనంతకృష్ణశర్మ మనవరాలు, జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య రాళ్లపల్లి దీప్త ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. రాళ్లపల్లి సాహిత్యంపై టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసులు డా. గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్, శ్రీమతి ఎన్సి. శ్రీదేవి ప్రసంగిస్తారు. శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ అనంతపురం జిల్లా రాళ్లపల్లి గ్రామంలో 1893, జనవరి 23న జన్మిం చారు. మైసూరు మహారాజ కళాశాలలో 38 సంవత్సరాలు తెలుగు ఆచార్యులుగా సేవ లందించారు. రేడియోకు "ఆకాశవాణి" అని పేరు పెట్టింది వీరే. వీరి ప్రతిభను గుర్తించి అప్పటి టీటీడీ ఈవో చెలికాని అన్నారావు 1949లో శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ బాధ్యతలను అప్పగించారు. అప్పటికే తిరుమల శ్రీవారి ఆలయంలోని తాళ్లపాక అరలోంచి వెలుగుచూసిన సంకీర్తనలను పరిష్కరించే బాధ్యతను వారికి అప్పగించారు. సంకీర్తనలను రాగి రేకుల నుండి పరిష్కరించి గ్రంథస్తం చేయ డంతో పాటు కొన్ని వందల సంకీర్తనలను ఆయన స్వరపరిచారు. శ్రీఅనంతకృష్ణ శర్మను 1979, మార్చి 11న టీటీడీ ఆస్థాన విద్వాంసులుగా నియమించారు.

చిత్తూరులో నీవా నగరవనం ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కేంద్రంలో చిత్తూరు శివారు ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నీవ నగర వనం ను రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నగర వనాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా సుమారు రెండు కోట్లతో చిత్తూరు నగర వాసులకు ఆహ్లాద కర వాతావరణాన్ని అందించాలన్న లక్ష్యంతో ఈ పార్కు ఏర్పాటు చేసినట్లు చెప్పారు .ఇందులో వాకింగ్ ట్రాక్, నక్షత్రాలు రాసి వనాలు, పిల్లలు ఆడుకునేందుకు క్రీడ పరికరాలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ అధికారి చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు వాసులకు ఈ పార్క్ ఎంత దోహదపడుతుందని కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ పార్కును అభివృద్ధి చేసినట్లు తెలిపారు. త్వరలోనే యోగ కేంద్రం కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పలువురు ఫారెస్ట్ అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలి

రైతులపై ఢిల్లీ పోలీసుల దాడులను అరికట్టాలి:సిపిఐ సిపిఎం డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు:కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అలంబిస్తున్న రైతు ,కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం చిత్తూరు రైల్వే స్టేషన్ వద్ద సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు , సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పి హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయకపోవడంతో మరో పోరాటం చేస్తున్న రైతాంగం పై విచక్షణ రహితంగా దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు చేత దాడి చేయడం దుర్మార్గమని రైతులు పై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈరోజు నిరసన కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. 14 న దేశ రాజధాని ఢిల్లీలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం జరుగుతున్నదని ఆ సందర్భంగా దేశంలోని రైతాంగం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు అందు బాటులో ఉంటున్న రైల్వే లను ప్రైవేటీకరణ చేసేదిశ వేగంగా పావులు కదుపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసి భవిష్యత్తు తరాలకు ఉపాధి అవకాశాల్లేకుండా చేయడం దుర్మార్గ మన్నారు. ఎన్నికల సందర్భంగా కొన్ని రకాల తాయిలాలు మాత్రం ఇస్తే సరిపోదని దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతన్నలకు ప్రమాదకరమైన వ్యవసాయ నల్ల చట్టాలను ఎందుకు రద్దు చేయరని ప్రశ్నించారు. రైతులకు వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులను మోసం చేయడం దగా చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదు అన్నారు ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ మరియు దానికి వంత పాడుతున్న వైఎస్ఆర్సిపి టిడిపి జనసేన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి .సి. గోపీనాథ్ , సిపిఐ జిల్లా సమితి సభ్యులు దాసరి చంద్ర , కే .రమాదేవి, హెచ్ బాలాజీ రావు, సిపిఎం నాయకులు జ్యోతి, లోకనాథం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాబుకు ఓటు వేస్తే అభివృద్ధిలో ఐదేళ్ళు మళ్ళా వెనక్కి పోతారు:పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం పట్టణంలో 5 కోట్లతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని , రాజన్న క్యాంటీన్ కార్యాలయం , పి. ఏ. సి. ఎస్ కార్యాలయం, చెరువు కట్టపై కాంపౌండ్ వాల్ ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఈ ఐ దు సంవత్సరాల లో కుప్పం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని రాష్ట్ర విద్యుత్, అటవీ,గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గం లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అములు చేయడం జరిగిందన్నారు. కుప్పం నుమున్సిపాలిటీగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కుప్పం ను రెవెన్యూ డివిజన్ గాను, పోలీస్ సబ్ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి ఏమైతే చెప్పాడో వాటన్నిటిని వందకు వంద శాతం ఈ ఐదు సంవత్సరాలలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కుప్పం మున్సిపాలిటీలో ప్రత్యేకంగా రూ. 60 కోట్లు నిధులు వెచ్చించి డ్రైనేజీ, రోడ్లు నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. హంద్రీనీవా సుజల ప్రవంతి జలాలు ద్వారా పలమనేరు, కుప్పం నియోజకవర్గాల కు తాగునీరు, సాగునీరు అందిస్తామని చెప్పిన మాట ప్రకారంగా ఇటీవలే కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా పలమనేరు కుప్పం నియోజకవర్గాలలో 110 చెరువులను నీటితో నింపడం జరుగుతుందని, ఇప్పటికే మూడు చెరువులను నీటితో నింపడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాలకు నాలుగు విడతల్లో వారి రుణాలను చెల్లించడం జరిగిందన్నారు. 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు చేయూత పథకం ద్వారా ప్రతి సంవత్సరం రూ. 18750 చొప్పున 4 విడతల్లో 75 వేల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిందే చేసి చూపిస్తాడని, రాష్ట్రంలో దాదాపు 30 లక్షల పై గృహాలకు అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిందని, అందులో 16 లక్షల వరకు గృహాలు నిర్మాణాలు కూడా పూర్తయినయని తెలిపారు. వైఎస్సార్ చేయూత నాలుగో విడత కు సంబంధించి 2281 మహిళా సంఘాలకు రూ. 4.27 కోట్లు నిధులు చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు యన్. రెడ్డప్ప, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, మెప్మా పీడీ రాధమ్మ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చే శ్రీకృష్ణ దేవరాయల విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని గంగినేని చెరువు సమీపంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. విగ్రహ నిర్మాణానికి ఏపీఎస్ఆర్టీసీ మాజీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, విజయానంద రెడ్డి, పలువురు బలిజ సంఘం నేతలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది. ఉదయం శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై ఊరేగింపుగా అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు.ఆ తరువాత అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు. శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు.సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది.హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పర స్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరునికి టీటీడీ పట్టు వస్త్రాలు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆది దంపతుల కల్యాణం కోసం ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఏవీ ధర్మారెడ్డి ఈ పట్టు వస్త్రాలు తీసుకువచ్చారు. పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన ధర్మారెడ్డికి ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. మణికంఠ ఆలయం వద్ద నుంచి పట్టు వస్త్రాలను మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య వేడుకగా తీసుకెళ్లారు. అలంకార మండపంలో ఈ పట్టు వస్త్రాలను వేదపండితులకు శాస్త్రోక్తంగా అంద జేశారు. అనంతరం ఏవీ ధర్మారెడ్డి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. కాగా శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞానప్రసూనాంబ అమ్మవారి కల్యాణం కోసం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి, విజయవాడ కనకదుర్గ, శ్రీశైలం మల్లిఖార్జున స్వామి ఆలయాల ఆధ్వర్యంలో కూడా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అధికారులు వీరికి సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి పట్టు వస్త్రాలను స్వీకరించారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు.

శ్రీ చెంగాళమ్మకు బంగారు లక్ష్మీకాసుల హారం బహూకరణ

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మ వారికి బంగారు లక్ష్మీ కాసులు హారం(034గ్రా 400 మీ. గ్రా) డా.కె. సతీష్ శ్రీనివాస కుటుంబ సభ్యులు, చెన్నై వారు ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ చంద్రశేఖర్ రెడ్డి, కల్లపుడి సురేష్ బాబుల ద్వారా దేవస్థానమునకు అందజేయుట జరిగింది మరియు దేవస్థానము నందు జరుగు నిత్య అన్నదానమునకు మొగ్గలూరు బాలసుబ్రమణ్యం కుటుంబ సభ్యులు, సూళ్ళూరుపేట వారు రూ.65,000/-లు నగదును విరాళంగా అందించారు.

దీవి సత్రం 12న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల సర్వసభ్య సమావేశాని మంగళవారం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఓ శివరాజ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో శివరాజ్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు దువ్వూరు సుజాతమ్మ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల శాఖ అధికారులు కచ్చితంగా హాజరు కావాలి అన్ని సూచించారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి విజయానందరెడ్డి విరాళం

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరులో వన్నియకుల క్షత్రియ కులస్తుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 20 లక్షల రూపాయలను విరాళం ఇస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ మాజీ వైస్ చైర్మన్ చిత్తూరు వైసిపి అభ్యర్థి విజయానంద రెడ్డి తెలిపారు. చిత్తూరు చెర్లోపల్లి క్రాస్ సమీపంలో ని జాతీయ హైవే ప్రక్కన ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రెండెకరాలు కేటాయించింది. ఆ సామాజికవర్గ నాయకులు ,ప్రజాప్రతినిధుల కోరిక మేరకు విజయానందరెడ్డి ప్రత్యేక చొరవతో అతివిలువైన భూమిని ప్రభుత్వం కేటాయించగా ఆదివారం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి భవననిర్మాణానికి 20 లక్షలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాశి నాయకర్ , కన్నన్ , డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, పిచ్చాండి, కట్టమంచి కుమార్, కెప్టెన్ శివ , చెందామరై, రాజేంద్ర నాయకర్ , కార్పొరేటర్లు గణేష్, వెంకట్ , శశి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.